# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్**

కాశీబుగ్గ, అక్టోబర్ 1 : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు అన్ని విధాలుగా ఎదగాలని ఎమ్మెల్యే అరూరి రమేశ్ తెలిపారు. ఆదివారం 14వ డివిజన్ బాలాజీనగర్‌లోని శుభం గార్డెన్స్‌లో డివిజన్‌లోని 14ఎస్ఎల్ఎఫ్ వార్షిక మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పావలా వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షురాలు ఎల్లావుల లలితాకుమార్ యాదవ్, కార్పొరేటర్ సులోచన, బీఆర్ఎస్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాగబోయిన మాధవి, నాయకులు కేతిరి రాజశేఖర్, గండ్రాతి భాస్కర్, పత్రి సుభాష్, పత్రి రాజపోషాలు, గంధం గోవిందు, పసులాది మల్లయ్య, యాకస్వామి, భూక్యా శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

### అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే అరూరి

కరీమాబాద్, అక్టోబర్ 1 : ప్రభుత్వ సహకారంతో డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ అన్నారు. ఆదివారం 43వ డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో రూ.3కోట్ల11లక్షల తో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేశ్ మాట్లాడుతూ కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఇంటికీ సంక్షేమ పథకం అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న అరూరి రమేశ్

### 'అరూరి' హ్యాట్రిక్ సాధిస్తాడు : ఎంపీపీ మార్నేని మధుమతి

ఐనవోలు, అక్టోంబర్ 1 : ఎమ్మెల్యే అరూరి రమేశ్ ముచ్చటగా మూడోసారి అధిక మెజార్టీలో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తాడని ఎంపీపీ మార్నేని మధుమతి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచార రథాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ మునిగాల సంపత్‌కుమార్, సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఒంటిమామిడిపల్లి మాజీ సర్పంచ్ ఆడెపు దయాకర్, మాజీ ఉప సర్పంచ్ కొట్టం రాజు, అఖిల బాబు, కళాకారులు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ICICI, HDFC, AXIS, INDUSLND బ్యాంక్స్ క్రెడిట్ కార్డ్స్ సేలింగ్ కోసం ఎక్స్‌పీరియన్స్ & ఫ్రెషర్స్ లేడి టెలికాలర్స్ కావలెను. సాలరీ+ఇన్సెంటివ్స్, జాబ్ లోకేషన్–హన్మకొండ. సెల్: 8886188690. NTW-5678

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-310380

**RENT**



★వరంగల్ బీటుబజార్ అయ్యగారి దొడ్డి ఎదురు గల్లీలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 2,000 Sft. గలది. కిరాయికి ఇవ్వబడును. ఆఫీసులకు, షాపులకు, గోదాములకు అనువైనది. సంప్ర: 9700386212. NTW-321567

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565


# మినీ అంగన్‌వాడీల అప్‌గ్రేడ్

- రిటైర్డ్ అయిన వారికి ఆర్థికసాయం
- మరుసటి నెల నుంచే ఆసరా పింఛన్
- దురదృష్టవశాత్తు మరణిస్తే తక్షణ సాయం
- టీచర్లకు రూ.20వేలు.. ఆయాలకు రూ. 10వేలు
- హనుమకొండ జిల్లాలోని 27 మినీ అంగన్‌వాడీ కేంద్రాల ఉన్నతీకరణ
- ఉత్తర్వులు జారీ చేసిన సర్కారు

హనుమకొండ, అక్టోబర్ 1 : దేశంలో ఎక్కడ లేని విధంగా అంగన్‌వాడీలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలపై రాష్ట్ర సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. సెంటర్లను బలోపేతం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నది. అదే విధంగా అంగన్‌వాడీ సెంటర్లను బలోపేతం చేసేందుకు పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్నది. చిన్నారులకు ఆటాపాటలతో విద్యను బోధిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర ఏర్పాటు అనంతరం అంగన్‌వాడీ టీచర్ల వేతనం మూడు సార్లు పెంచారు. తాజాగా మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ఉన్నతీకరణతో హెల్పర్ టీచర్‌గా అప్‌గ్రేడ్ అవుతున్నారు. ఒక హెల్పర్ పోస్టు అదనంగా రానుందని ఆ శాఖ అధికారులు అంటున్నారు. కాగా, ఐసీడీఎస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లాలో 772 మెయిన్ అంగన్‌వాడీ సెంటర్లు, 27 మినీ అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయి. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో 27 మినీ కేంద్రాలు మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా మారనున్నాయి. దీంతో అంగన్‌వాడీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### విరమణ వయసు పెంపు..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల ఉద్యోగ విరమణ వయసును 65 ఏండ్లుగా నిర్ణయించింది. దేశంలో ఎక్కడా లేని విధంగా విరమణ సమయంలో అంగన్‌వాడీ టీచర్లకు రూ.లక్ష, హెల్పర్లకు రూ. 50వేల ఆర్థికసాయం ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే 50 ఏండ్లలోపు ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు రూ. 2లక్షల బీమా సౌకర్యం కల్పించడంతో పాటు 50 ఏండ్ల పైబడిన వారికి రూ. 2లక్షలు ఎక్స్‌గ్రేసియా ఇవ్వనున్నది. సర్వీస్‌లో ఉండగా మరణిస్తే తక్షణ సాయం కింద రూ. 20వేలు, హెల్పర్లకు రూ.10 వేలు అందించనున్నది. ఇక నుంచి ప్రతి నెలా 14వ తేదీ లోపు జీతాలు చెల్లించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. త్వరలోనే కేంద్ర ప్రభుత్వ పరిధిలోని డిమాండ్లను, రాష్ట్ర ప్రభుత్వం తరపున సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

### తెలంగాణలోనే అత్యధిక వేతనాలు..

అంగన్‌వాడీ టీచర్లకు అత్యధిక వేతనాలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని మంత్రి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు మూడు సార్లు వేతనాలు పెంచారని ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం అంగన్‌వాడీ టీచర్లకు రూ.13,650, మినీ అంగన్‌వాడీ టీచర్లకు రూ.7,800, హెల్పర్లకు రూ.7,800 చొప్పున వేతనాలు ఇస్తున్నారు. గత ప్రభుత్వాలు అంగన్‌వాడీలను పట్టించుకోకున్నప్పటికీ రాష్ట్ర ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ వారి సమస్యలను పరిష్కరించుకుంటూ వస్తున్నారు.

### మారనున్న సెంటర్ల రూపురేఖలు..

జిల్లా సంక్షేమ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని హనుమకొండ ప్రాజెక్టు పరిధిలో 10, పరకాల ప్రాజెక్టు పరిధిలో 4, భీమదేవరపల్లి ప్రాజెక్ట్ పరిధిలో 13 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో అంగన్‌వాడీ సెంటర్ల రూపురేఖలు మారనున్నాయి. ఇప్పటి వరకు మినీ అంగన్‌వాడీల్లో టీచరే ఆయాగా విధులు నిర్వర్తించేవారు. తాజా నిర్ణయంతో ఒక ఆయా పోస్టు రావడంతో పాటు మినీ అంగన్‌వాడీ టీచర్‌గా ఉన్న వారు మెయిన్ అంగన్‌వాడీ టీచర్‌గా మారనున్నారు. వేతనం కూడా రూ. 13,500లకు పెరుగనున్నది.

### అంగన్‌వాడీలు కేసీఆర్‌కు రుణపడి ఉంటారు..

**పీ సరస్వతి, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు, హనుమకొండ**



రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అంగన్‌వాడీలకు పీఆర్సీ ఇవ్వనున్న సీఎం కేసీఆర్‌కు అంగన్‌వాడీలు రుణపడి ఉంటారు. గత ప్రభుత్వాలు అంగన్‌వాడీలను విస్మరించినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ అంగన్‌వాడీల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నారు. స్వయంగా సీఎం అంగన్‌వాడీలతో ముఖాముఖి నిర్వహించి అన్నం పెట్టి జీతాలు పెంచారు. అంగన్‌వాడీ వర్కర్‌ను టీచర్‌గా నామకరణం చేసి మా హోదా పెంచారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా మినీ అంగన్‌వాడీలను అప్‌గ్రేడ్ చేస్తున్న ఆయనకే దక్కుతుంది.

### విరమణ వయస్సు 65ఏండ్లు అభినందనీయం

**ఈ సుగుణ, అంగన్‌వాడీ టీచర్**



అంగన్‌వాడీల విరమణ వయస్సు 65 ఏండ్లు నిర్ణయిచండం అభినందనీయం. గతంలో అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ చనిపోతే గత ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో మేమే చందాలు వేసుకొని ఆ కుటుంబానికి సహాయం చేసే వాళ్లం. ఇపుడు సీఎం కేసీఆర సర్వీసులో ఉన్న అంగన్ వాడీ టీచర్, హెల్పర్ దురదృష్టవశాత్తు చనిపోతే తక్షణ సాయంగా టీచర్‌కు రూ. 20వేలు, హెల్పర్‌కు రూ.10వేలు ఇస్తూ కుటుంబానికి అండగా నిలుస్తున్నారు.

# బోగస్ ఫైళ్ల కుంభ కోణంలో ఎన్నో సందేహాలు

**పోలీసుల విచారణలో వీడనున్న చిక్కుముడులు**

వరంగల్, అక్టోబర్ 1: గ్రేటర్ కమిషనర్ సంతకం ఫోర్జరీ చేసి బోగస్ ఫైళ్లను సృష్టించి రూ. 2.31కోట్లను కొల్లగొట్టిన బల్దియా సీనియర్ అసిస్టెంట్ బండా అన్వేష్ కుంభకోణంలో అనేక సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. సాఫీగా బోగస్ ఫైళ్లను ముందుకు నడిపిన వ్యవహారంలో అంతుచిక్కని ప్రశ్నలు ఉన్నాయి. బోగస్ ఫైళ్లతో రూ.2.31కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న కుంభకోణంలో మరికొంత మంది చేతులు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సెక్షన్ల నుంచి ఫైళ్లు వెళ్లకుండా నేరుగా అకౌంట్ సెక్షన్‌కు వెళ్లడం అక్కడి నుంచి ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సెక్షన్ నుంచి చెక్కులు బయటికి వచ్చేలా వ్యవహారంలో మరికొంత మంది సహకరించినట్లు బల్దియాలో ప్రచారం సాగుతోంది. బోగస్ ఫైళ్లు నడిపిన కాలంలో ఉన్నప్పటి అకౌంటెంట్‌పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు నేరుగా అకౌంట్ సెక్షన్ నుంచి ఫైళ్ల మూమెంట్ ముందుకు సాగినట్లు సీడీఎంఏ నుంచి వచ్చిన అధికారుల విచారణలో తేలడంతో అప్పటి అకౌంటెంట్‌పై అనుమానాలు బలపడుతున్నాయి. అయితే మొన్నటి వరకు పరారీలో ఉన్న కుంభకోణం సూత్రధారి అన్వేష్ శనివారం నేరుగా కోర్టులో లొంగిపోవడం, న్యాయమూర్తి రిమాండ్‌కు పంపిన విషయం తెలిసిందే. అయితే హైదరాబాద్ సీడీఎంఏ నుంచి వచ్చిన అధికారి విచారణలో అంతా నేనే చేశాను అని అన్వేష్ ఒప్పుకోవడం వెనుక అనేక సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అనాటి కమిషనర్, ప్రస్తుత సీడీఎంఏ పమేలా సత్పతి సంతకం ఫోర్టరీ చేసి బోగస్ ఫైళ్లతో రూ.2.31కోట్లను ప్రజాదనాన్ని కాజేసిన అన్వేష్‌ను పోలీసులు కస్టడిలోకి తీసుకుని విచారిస్తే గానీ చిక్కుముడులు వీడేలా కనిపించడం లేదు.

### అప్పటి అకౌంటెంట్‌పై అనుమానాలు


కమిషనర్ ఫోర్జరీ సంతకాలు, బోగస్ ఫైళ్ల కుంభకోణంలో అప్పటి అకౌంటెంట్‌పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నేరుగా అకౌంట్ సెక్షన్ ద్వారా ఫైళ్లు కదడం అనుమానాలు బలపడుతున్నాయి. అయితే అప్పటి అకౌంటెంట్ ప్రస్తుతం బదిలీపై వేరే జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్నారు. బోగస్ ఫైళ్ల బిల్లులు చెల్లింపుల కోసం అకౌంటెంట్ ప్రత్యేకంగా ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సెక్షన్‌కు పలుమార్లు ప్రత్యేకంగా తిరిగినట్లు విస్వసీయ సమాచారం. బిల్లుల చెల్లింపుల తర్వాత ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సెక్షన్ నుంచి అకౌంట్ సెక్షన్‌కు వచ్చినట్లు తెలుస్తోంది. కుంభకోణం సూత్రధారి అన్వేష్ అకౌంట్ సెక్షన్‌లో సంతకాలు చేసి బోగస్ ఫైళ్లను తీసుకెళ్లినట్లు సమాచారం. అకౌంట్ సెక్షన్ నుంచి వెళ్లిన ఫైళ్లు ఎం అయ్యాయనేది మిస్టరీగా మారింది. ప్రస్తుతం సదరు బోగస్ ఫైళ్లు కనిపించడం లేదు అధికారులు అంటున్నారు. అన్వేష్‌పై కేసు నమోదు చేసిన మట్టెవాడ పోలీసులు కుంభకోణానికి సంబంధించిన ప్రొసిడింగ్స్, ఫైళ్లను అందచేయాలని గ్రేటర్ అధికారులకు లేఖ అందచేసినప్పటికీ ఇప్పటి వరకు ఇవ్వలేదు. సీడీఎంఏ నుంచి వచ్చిన విచారణ అధికారికి సైతం ఫైళ్లను ఇవ్వనట్లు సమాచారం. వ్యవస్థకు సంబంధించిన ఫైళ్ల వ్యవహారం అంతా వ్యక్తుల మధ్య జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఒక్కడే కాకుండా మరికొంత మంది అధికారులు, ఉద్యోగుల హస్తం ఉన్నట్లు కార్పొరేషన్ వర్గాల నుంచి బలంగా వినిపిస్తోంది.

అన్వేష్‌పై మట్టెవాడ పోలీస్ స్టేషన్‌లో ఐదు సెక్షన్ల ద్వారా కేసులు నమోదు చేశారు. ఇంతవరకు పోలీసులు అతనిని విచారించలేదు. దీంతో కేసులో అసలు విషయాలు తేలడం లేదు. దీనిలో భాగంగానే మట్టెవాడ పోలీసులు అన్వేష్‌ను విచారణ నిమిత్తం తమ కస్టడికి అప్పగించాలని మంగళవారం కోర్టులో పిటిషన్ వేయనున్నట్లు సమాచారం. పోలీసుల విచారణలో కుంభకోణంలోని అసలు విషయాలు బయటికి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# కమల దళ ంలో 'ముదురుతున్న ముసలం'

- ప్రాధాన్యత కరువవుతోందని సీనియర్ల ఆవేదన
- మొరిపిరాలలో బీజేపీ నాయకుల రహస్య బేటీ
- కారు పార్టీ వైపు కాషాయ నేతల చూపు...?

రాయపర్తి, అక్టోబర్ 1 : మండలంలో బీజేపీకి పట్టున్న గ్రామాలుగా పేరున్న సన్నూరు, మైలారం, ఊకల్, మొరిపిరాల, పోతిరెడ్డిపల్లి, కాట్రపల్లి, కిష్టాపురం గ్రామాలకు చెందిన ఆరు పదుల వయస్సులోని సీనియర్ నాయకులు ప్రస్తుతం బీజేపీకి దూరమయ్యేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు సమాచారం. మండలానికి చెందిన ఓ జిల్లా స్థాయి నాయకుడు పాలకుర్తి శాసన సభ ఎన్నికల్లో అభ్యర్థిత్వం కోసం ఆరాటపడుతుండగా ఆయన ప్రధాన అనుచరుడినే మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించుకోవడం, సదరు మండల పార్టీ నాయకుడు తమకు పార్టీ, నిర్ణయాలు, తీర్మానాలు, సమావేశాల్లో ఏమాత్రం ప్రాధాన్యతను యివ్వకుండా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. అంతేగాక పార్టీ పదవులు, కార్యక్రమాల నిర్వహణలోనూ తమను కనీసం సలహాలు, సూచనలు కూడా అడుగకుండా ఒంటెద్దు పోకడలు అవలంబిస్తున్నారని మండిపడుతున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఓటమెరుగని నేతగా, ప్రజాకర్షక పాలకుడిగా ఉన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సైతం తమను 'పువ్వు పార్టోళ్ళు' బాగున్నారా అంటూ ఆత్మీయంగా పలుకరిస్తుంటారని... తమ బీజేపీ నేతలు మాత్రం సీనియర్లుగా ఉన్న మమ్మల్ని గంజిలో ఈగల కంటే అధ్వానంగా తీసి పారేస్తున్నరంటూ వాపోతున్నారు... ఆదివారం తాజాగా మండలంలోని మొరిపిరాల గ్రామంలోని ఓ రహస్య ప్రాంతంలో పార్టీ జిల్లా నాయకుడు రావుల అనిల్‌కుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కన్నెకంటి కృష్ణారెడ్డి, సన్నూరు గ్రామ మాజీ సర్పంచ్ కుందూరు భీష్మారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు తాళ్ల సోమిరెడ్డి, పెరటి యాదవరెడ్డి, తాళ్ల సందీప్‌రెడ్డి, చిన్నాల వాసు, అబ్బురబోయిన ప్రవీణ్‌కుమార్, అనుముల యాదయ్య, ప్రశాంత్, రాజు, రామచంద్రారెడ్డి, సురేశ్, సుమన్, నరేశ్‌లు రహస్యంగా ప్రత్యేక సమావేశం నిర్వహించుకున్నట్లు తెలిసింది. పార్టీ జిల్లా నాయకత్వం పట్టించుకోని పక్షంలో భారతీయ జనతా పార్టీని వీడీ భారత రాష్ట్ర సమితిలో చేరాలని సదరు సమావేశంలో అనుకున్నట్లు సమాచారం. కమల దళ నాయకులు కారెక్కితే మండలంలో పువ్వు పార్టీ పుష్కరిలో కలిసిపోవడం ఖాయంగా కన్పిస్తున్నది.


మొరిపిరాలలో రహస్యంగా సమావేశమైన బీజేపీ సీనియర్ నాయకులు